


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 102 శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

## ప్రధాని మోదీతో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-V భేటీ..

భారత పర్యటనలో ఉన్న షియా ఇస్మాయిలీ ముస్లింల 50వ ఆధ్యాత్మిక నాయకుడు (ఇమామ్), ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ఛైర్మన్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-V ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, యువత, మహిళా సాధికారత వంటి కీలక రంగాలలో AKDNతో - మిగతా 2లో



## జోర్డాన్‌లోని యూఎస్ బేస్ పై ఇరాన్ దాడి.. పలు యుద్ధ విమానాల ధ్వంసం

- జోర్డాన్‌లోని అమెరికా వైమానిక స్థావరం పై ఇరాన్ క్షిపణి దాడులు
- దాడిలో పలు యూఎస్ యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని రిపోర్ట్
- ఇరాన్ దాడులను ప్యాట్రియాట్ క్షిపణులతో తిప్పికొట్టిన అమెరికా దళాలు
- ఎన్నికల తర్వాత యుద్ధం ముగియవచ్చన్న డొనాల్డ్ ట్రంప్



2

## ఎల్ నినోపై చంద్రబాబు సమగ్ర వ్యూహం: కలెక్టర్లకు కీలక ఆదేశాలు




రాష్ట్రం పై 'సూపర్ ఎల్ నినో' ప్రభావం పొంచి ఉన్న నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశం పై లోతుగా చర్చించి, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎల్ నినో విపత్తును ఒక సవాల్‌గా స్వీకరించి, రైతులు, వినియోగదారుల పై దాని ప్రభావం పడకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. - మిగతా 2లో

# బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి..

- కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
- అసెంబ్లీ కార్యకలాపాలను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపణ
- అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ అహంకారం వీడలేదని వ్యాఖ్య
- ప్రతిపక్షాల కుట్రలను సమర్థంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యేలకు పిలుపు
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు- మిగతా 2లో



## రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. - మిగతా 2లో



## నాగార్జున వర్సిటీ గోల్డెన్ జూబ్లీకి ప్రత్యేక గుర్తింపు.. పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన నారా లోకేశ్

- ఆచార్య నాగార్జున వర్సిటీ 50 ఏళ్ల ప్రస్థానం
- స్వర్ణోత్సవ స్టాంప్ ఆవిష్కరణ
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా విడుదల
- కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ ఉన్నతాధికారులు, వర్సిటీ వీసీ



2

## ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి



- సచివాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఉద్యోగి
- సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు
- బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి ఏసీబీ అధికారులు

2

## 22ఏ భూముల పై చర్చకు డిమాండ్.. మండలిలో రసాభాస..



- చైర్మన్ పోడియం వైపు దూసుకెళ్లిన బీఆర్ఎస్ సభ్యులు
- 22ఏ భూములపై చర్చకు అనుమతించపోవడంతో వాకౌట్ చేసిన సభ్యులు
- మార్షల్స్ వ్యవహరించిన తీరు పై మధుసూదనాచారి మండిపాటు

తెలంగాణ శాసనమండలిలో 22ఏ నిషేధిత భూముల వివాదం పై ఈరోజు తీవ్ర గందరగోళం నెలకొంది.

- మిగతా 2లో

## గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదన్న రంగనాథ్



హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. - మిగతా 2లో

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

## ప్రధాని మోదీతో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-V భేటీ..

ఈ భేటీలో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, యువత, మహిళా సాధికారత వంటి కీలక రంగాలలో ప్రాఖణచీతో ఉన్న సుదీర్ఘ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నాయకులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'X' ద్వారా స్పందిస్తూ... 'హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-Vని కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన తండ్రి, దివంగత ఆగా ఖాన్-IV అభివృద్ధి రంగంలో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నాం. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా-యువజన సాధికారత వంటి రంగాల్లో AKDNతో మన భాగస్వామ్యాన్ని పెంచుకునే మార్గాలపై చర్చించాం' అని పేర్కొన్నారు.

ప్రిన్స్ రహీమ్ పర్యటన విశేషాలు

తొలి అధికారిక పర్యటన: ఇస్మాయిలీ సమాజం 50వ ఇమామ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రిన్స్ రహీమ్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ముఖ్య నేతలతో భేటీ: ఈ పర్యటనలో భాగంగా ఆయన ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌లతో ఇప్పటికే సమావేశమయ్యారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షాలను కూడా కలవనున్నారు. పలు నగరాల్లో పర్యటన: సెప్టెంబర్ 15 వరకు సాగే ఈ వారపు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీతో పాటు అహ్మదాబాద్, ముంబై, హైదరాబాద్ నగరాలను సందర్శించనున్నారు. అక్కడ AKDN ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సామాజిక, వారసత్వ, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రిన్స్ రహీమ్ పరిశీలిస్తారు. భారత ప్రభుత్వం, ఆగా ఖాన్ ఫౌండేషన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సంబంధాలను ఈ పర్యటన మరింత ముందుకు తీసుకెళ్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## జోర్డాన్‌లోని యూఎస్ బేస్ పై ఇరాన్ దాడి.. పలు యుద్ధ విమానాల ధ్వంసం

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. జోర్డాన్‌లోని అమెరికా వైమానిక స్థావరం పై బుధవారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో పలు అమెరికా యుద్ధ విమానాలు ధ్వంసమైనట్లు సమాచారం. ఈ దాడిలో ఒక ఏ-10 థండర్‌బోల్ట్ యుద్ధ విమానం ఎడమ రెక్క పూర్తిగా ధ్వంసమైందని, మరో ఎనిమిది ఎఫ్-15 ఫైటర్ జెట్‌లు పాక్షికంగా దెబ్బతిన్నాయని సీబీఎస్ రిపోర్టర్ జెన్నిఫర్ జాకబ్స్ తన 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. ఇరాన్ దాడులను తిప్పికొట్టే క్రమంలో జోర్డాన్‌లోని అమెరికా దళాలు 30కి పైగా ప్యాట్రియాట్ క్షిపణులను ప్రయోగించాయి. ఇటీవల అమెరికా యుద్ధ నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకోగా, అందుకు ప్రతీకారంగా అమెరికా ఐదు ఇరాన్ ఆయిల్ ట్యాంకర్లను ధ్వంసం చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలోనే తాజా దాడి చోటుచేసుకుంది. తాము ఎనిమిది అమెరికా ఆయిల్ ట్యాంకర్లు, రెండు యుద్ధ నౌకలతో పాటు జోర్డాన్‌లోని మువఫఖ్ సల్తీ వైమానిక స్థావరంపై దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. ఈ పరిణామాల పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. నవంబర్‌లో జరగనున్న ఎన్నికల తర్వాత ఇరాన్‌తో వివాదం సద్దుమణగవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యుద్ధాన్ని సుదీర్ఘకాలం కొనసాగించే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, కేవలం అమెరికా ఎన్నికలను ప్రభావితం చేయడానికే ఆ దేశం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని బుధవారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు.

## కోర్టుకెక్కితే బెడిసికొట్టింది.. అక్రమ భవనం సీల్ చేయాలని హైకోర్టు ఆదేశం!

అక్రమ నిర్మాణాన్ని క్రమబద్ధీకరించాలని కోరుతూ కోర్టుకెక్కిన ఓ భవన యజమానికి తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పిటిషనర్‌కు ఎలాంటి ఉపశమనం ఇవ్వకపోగా, ఆ అక్రమ భవనాన్ని తక్షణమే సీల్ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని ఆదేశించింది. అంతేకాకుండా, ఇక పై రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిర్మాణ స్థలం వద్ద తప్పనిసరిగా బిల్డింగ్ పర్మిషన్ వివరాలను ప్రదర్శించాలని కీలకమైన ఆదేశాలు జారీ చేసింది.

అసలేం జరిగిందంటే..

హైదరాబాద్ పాతబస్తీలోని సిద్దంబర్ బజార్‌లో రాజ్ కుమార్ అనే వ్యాపారికి చెందిన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రౌండ్ ప్లస్ ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం పై జీహెచ్ఎంసీ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఆగస్టు 5, 2026న నిర్మాణాన్ని ఆపాలని ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ నిర్మాణం కొనసాగడంతో, తన అదనపు నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్లు 455-A, 455-AA కింద రెగ్యులరైజ్ చేయాలంటూ రాజ్ కుమార్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

రూ. 1 స్కీమ్‌తో మోసం

ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం.. పిటిషనర్ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించింది. జీహెచ్ఎంసీ వాదనల ప్రకారం, రాజ్ కుమార్‌కు మొత్తం 114.14 చదరపు గజాల స్థలం ఉండగా, కేవలం 43.29 చదరపు మీటర్లకే తన పేరు మీద పర్మిషన్ తీసుకున్నారు. మిగిలిన భాగాన్ని మరో ముగ్గురి పేర్ల మీద చూపించారు. 75 గజాల లోపు ప్లాట్లకు వర్తించే తెలంగాణ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ కింద ఉన్న 1 టోకెన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేసేందుకే ఇలా చేశారని జీహెచ్ఎంసీ కోర్టుకు వివరించింది. నిబంధనల ప్రకారం, 75 గజాల కంటే పెద్ద ప్లాట్‌ను ఇలా విభజించి మినహాయింపులు పొందడం చట్టవిరుద్ధం. జీహెచ్ఎంసీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, పిటిషనర్‌కు ఉపశమనం కల్పించేందుకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి చెప్పింది. రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన నిర్మాణాన్ని కొనసాగించే హక్కు రాదని, ముఖ్యంగా ఆస్తికి సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఇది వర్తించదని జస్టిస్ విజయసేన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి..

ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ఈ మేరకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభా కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గలేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభ్యులు పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించడమే కాకుండా, మహిళా అధికారుల ముందే టీ-షర్టులు తీసి అసభ్యంగా ప్రవర్తించారని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్పీకర్‌పై అత్యంత అభ్యంతరకర భాషను ఉపయోగిస్తూ, సభా కార్యక్రమాలకు విఘాతం కలిగించారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రతిపక్షాల కుతంత్రాలను బలంగా తిప్పికొట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలందరూ తప్పనిసరిగా అసెంబ్లీకి హాజరై, చర్చల్లో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సూచించారు.

## ఎల్ నినో పై చంద్రబాబు సమగ్ర వ్యూహం: కలెక్టర్లకు కీలక ఆదేశాలు

ఈ విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, మంత్రులు, అధికారులు, కలెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నీటిపారుదల ప్రాజెక్టుల ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కి చెప్పారు. "ఈ సీజన్‌లో తీవ్రమైన ఎల్ నినో పరిస్థితుల్లోనూ పట్టిసీమ ద్వారా 39.5 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించి లక్షల ఎకరాల పంటను కాపాడగలిగాం. ప్రస్తుతం పట్టిసీమ నుంచి 8,100 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా, ప్రకాశం బ్యారేజీకి 6,700 క్యూసెక్కులు చేరుతోంది. ఇదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని కరవు నుంచి శాశ్వతంగా గట్టెక్కించే 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలి" అని లక్ష్యం నిర్దేశించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా పనులను వేగవంతం చేసిన జలవనరుల శాఖ మంత్రిని, అధికారులను అభినందించారు. నిర్దేశిత గడువు కంటే ముందే పనులు పూర్తి చేసే కాంట్రాక్టర్లకు, అధికారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. ఎల్ నినో ప్రభావం కేవలం వ్యవసాయంపైనే కాకుండా, ద్రవ్యోల్బణం రూపంలో సాధారణ ప్రజలపైనా ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. "పంటలు సరిగా పండకపోతే నిత్యావసరాల ధరలు పెరిగే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టేందుకు మంత్రుల కమిటీ నిరంతరం పనిచేయాలి. రైతు బజార్లను చైతన్యవంతం చేయాలి. భవిష్యత్తులో డిమాండ్ ఉండే ఉల్లి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల వంటి పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలి. అవసరమైతే రాయితీలపై విత్తనాలు అందించి, కనీస మద్దతు ధర ప్రకటించే అంశాన్ని కూడా పరిశీలించాలి" అని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏయే పంటలకు బీమా ఉందో గుర్తించి, ఆ పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, పంట నష్టపోతే బీమా డబ్బులు అందేలా చూడాలని స్పష్టం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను నింపాలని, వచ్చే వేసవి వరకు నీటి సరఫరాకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. గతంలో తిరుమలకు నీటి ఎద్దడి వచ్చినప్పుడు 100 రోజుల్లో పైపులైన్ వేసి సంక్షోభాన్ని నివారించిన విషయాన్ని గుర్తుచేశారు. పశువుల దాణాకు కొరత రాకుండా, పచ్చదనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని ఈరోజు ఆయన సందర్శించిన పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు. నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ఈ భారీ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే తక్షణమే ప్రవర్తన, పత్రాలపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నాగార్జున వర్సిటీ గోల్డెన్ జూబ్లీకి ప్రత్యేక గుర్తింపు..పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన నారా లోకేశ్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) 50 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా రూపొందించిన ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. గురువారం సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీ స్వర్ణోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకలు చిరకాలం గుర్తుండిపోయేలా ఈ ప్రత్యేక స్టాంప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని ఈ ప్రత్యేక స్టాంప్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా కూడా పంచుకున్నారు. యూనివర్సిటీ 50 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలు, విద్యారంగానికి అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. స్వర్ణోత్సవాల నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యామండలి కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు, రెక్టార్ ఆర్. శివరామ్ ప్రసాద్, రిజిస్ట్రార్ జి. సింహాచలం సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి

తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గురువారం సచివాలయ ప్రాంగణంలో నిఘా ఏర్పాటు చేశారు. సచివాలయంలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేయడం వెనుక మరికొందరి పాత్ర ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రెగ్యులర్ అధికారుల ప్రమేయం ఉందా? అన్నదీ ఏసీబీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 22ఏ భూముల పై చర్చకు డిమాండ్.. మండలిలో రసాభాస..

సభ ప్రారంభమైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ రికార్డులు, 22ఏ భూములకు సంబంధించిన సమస్యలపై తక్షణమే పూర్తిస్థాయి చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే మండలి చైర్మన్ ఈ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ, ముందస్తు ఎజెండా ప్రకారం ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్మన్ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు దూసుకెళ్లి నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో సభను సజావుగా సాగనివ్వాలని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభ్యులు తమ స్థానాల్లో కూర్చుని సహకరించాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేసినప్పటికీ బీఆర్ఎస్ నేతలు శాంతించలేదు. ప్రభుత్వం చర్చకు భయపడుతోందని ఆరోపిస్తూ సభ జరుగుతున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులందరూ మండలి నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. వాకౌట్ అనంతరం మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ... శాసనమండలి ప్రాంగణంలో ప్రతిపక్ష సభ్యుల పట్ల మార్షల్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధుల హక్కులను భంగపరిచేలా మార్షల్స్ వ్యవహరించడం శోచనీయమని ఆయన మండిపడ్డారు.

## గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదన్న రంగనాథ్

చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయోడైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు. నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

వార్త సాక్షం — తెలుగు దిన పత్రిక
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

# సంపాదకీయం

## వ్యవస్థలో మార్పు మనిషి పరివర్తనకు హామీ ఇవ్వదు



నా వ్యాసంలోని కొన్ని ప్రశ్నలను ఐదు అంశాలుగా విడదీసి సమాధానం ఇచ్చారు. వారు లేవనెత్తిన ప్రతి అంశానికీ విడివిడిగా సమాధానం చెప్పడం కంటే ఆ ఐదు ప్రశ్నల వెనక ఉన్న ఒకే కేంద్ర భావాన్ని మరోసారి పరిశీలించడం అవసరం. సమాజాన్ని మార్చాలంటే ముందుగా సమాజాన్ని నిర్మించే సంబంధాలను అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో మార్క్స్ విశ్లేషణకు ప్రత్యామ్నాయం వెతకాల్సిన అవసరం లేదు. శ్రమ, ఉత్పత్తి, ఆస్తి, వర్గ సంబంధాలు మనిషి జీవితాన్ని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయన్నది చారిత్రక వాస్తవం. కానీ ఇక్కడే మరో ప్రశ్న-- సమాజాన్ని నిర్మించే సంబంధాలను మార్చిన తర్వాత ఆ సంబంధాల్లో జీవించిన మనిషి కూడా అంతే వేగంగా మారిపోతాడా? ఒక వ్యవస్థను మార్చడం ఆ వ్యవస్థలో ఏర్పడిన మనస్తత్వాన్ని మార్చడం ఒకటేనా? ఈ ప్రశ్న మార్క్స్‌ను తిరస్కరించేది కాదు. బుద్ధుడు దుఃఖాన్ని చూశాడు. అంబేడ్కర్ కులాధిపత్యాన్ని సవాలు చేశాడు. మార్క్స్ దోపిడీకి పునాదిగా ఉన్న వర్గ సంబంధాలను విశ్లేషించాడు. ముగ్గురి మార్గాలు వేరైనప్పటికీ వారిని కలిపే ఉమ్మడి తాత్విక ఆందోళన ఉంది: మనిషిని నిర్దేశించే పరిస్థితులను, అతని ప్రవర్తనను రూపొందించే సామాజిక సంబంధాలను ప్రశ్నించడం. కానీ విముక్తి కోసం పుట్టిన ఆలోచనను కూడా మనిషి తన స్వార్థానికి ఎందుకు ఉపయోగించుకుంటాడు? ఈ ప్రశ్నకు సమాధానం సిద్ధాంతంలో మాత్రమే కాదు. ఆ సిద్ధాంతాన్ని స్వీకరించే మానవ ప్రవృత్తిలో కూడా వెతకాలి. ఆ ఆలోచన స్వీకరించిన మనిషి తనలోని అధికార ప్రవృత్తిని కూడా ప్రశ్నించగలడా? మానవ వైరుధ్యం మొదలయ్యేది ఇక్కడే. అందుకే 'మనిషి మార్పు' అనే ప్రశ్నను కేవలం నైతిక ఉపదేశంగా చూడలేం. అది ఒక మానసిక ప్రశ్న. ఒక వ్యక్తి సమానత్వాన్ని ప్రకటిస్తూనే ఇంట్లో స్త్రీపై ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చు. కులాధిపత్యాన్ని వ్యతిరేకిస్తూనే వ్యక్తిగత సంబంధాల్లో మరో రూపంలో ఆ ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చు. అది అతను చెప్పే సిద్ధాంతాన్ని తప్పు అని నిరూపించదు; కానీ ఆ సిద్ధాంతాన్ని చెప్పడం, దాన్ని తన ప్రవర్తనలోకి తీసుకురావడం ఒకటే కాదని మాత్రం చూపిస్తుంది. మార్క్స్ పెట్టుబడిని కేవలం వ్యక్తిగత దురాశగా కాకుండా సజీవశ్రమను స్వాధీనం చేసుకునే సామాజిక సంబంధంగా విశ్లేషించారు. కాబట్టి దోపిడీ నిర్మాణాన్ని మార్చడం అవసరమే. కానీ దోపిడీ చేసే వర్గం ఏదీ, దోపిడీకి గురయ్యే వర్గం ఏదీ అని గుర్తించిన తర్వాత దాని స్థానంలో కొత్త ఆధిపత్యం ఏర్పడకుండా ఎలా చూడాలన్నది మరో ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఆర్థిక నిర్మాణం నుంచి మానవ మనస్తత్వం వైపు చూడాల్సి వస్తుంది. ఆధిపత్యం ఎప్పుడూ బయట నుంచి మాత్రమే మనిషిని నియంత్రించదు. కొన్నిసార్లు అది అతని అంతరంగంలోకి ప్రవేశించి అతని ప్రవర్తనలోనే స్థానం సంపాదిస్తుంది. తీవ్రమైన అణచివేత, భయం, అభద్రతా భావాలను ఎదుర్కొన్న వ్యక్తి కొన్ని సందర్భాల్లో తెలియకుండానే తాను ఎదుర్కొన్న అధికార భాషను, ఆధిపత్య పద్ధతులను అనుకరించవచ్చు. ఒక వ్యక్తి చాలాకాలం అణచివేతను అనుభవించినప్పటికీ అతను స్వయం చాలకంగా నైతిక పాలకుడిగా మారడు. తాను కోరుకున్న విముక్తి భాషను కాకుండా, తాను చూసిన అధికార భాషను పునరుత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. సైకో ఎనాలసిస్‌లో 'దాడి చేసేవాడితో తాదాత్మ్యం' అనే భావన ఈ మానసిక ప్రక్రియకు ఉదాహరణ. ఇక్కడే వ్యవస్థ మార్పుకు, మానవ మార్పుకు మధ్య ఖాళీ కనిపిస్తుంది. తనలోని ఆధిపత్య నిర్మాణాన్ని ప్రశ్నించని మనిషి పాత అధికార సంబంధాలను కొనసాగించగలడు. తన స్వార్థాన్ని సామాజిక ప్రయోజనంగా, తన ఆధిపత్యాన్ని క్రమశిక్షణగా, తన అధికారాన్ని విముక్తి అవసరంగా సమర్థించుకునే మానసిక ప్రక్రియను కూడా మనం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంటుంది. వ్యవస్థలో మార్పు మనిషి అంతర్గత మార్పుకు హామీ ఇవ్వదు. ఒక విప్లవం ఆర్థిక వ్యవస్థను మార్చగలిగినా, దాన్ని నడిపే మనిషి తనలోని పాత మానసిక నిర్మాణాలను మార్చుకోకపోతే ఆధిపత్యం రూపాన్ని మాత్రమే మార్చుకొని తిరిగి రావచ్చు. కాబట్టి ప్రశ్న-- మార్క్స్ సరా? కాదా? అన్నది కాదు. శ్రమ సంబంధాలు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తాయని అంగీకరించిన తర్వాత కూడా, మనిషి వాటిని ఎలా అనుభవిస్తాడు, వాటికి ఎలా ప్రతిస్పందిస్తాడు, వాటి నుంచి నేర్చుకునే విలువలను తన ప్రవర్తనలో ఎలా మలచుకుంటాడు అన్నది కూడా అధ్యయనం చేయాల్సిందే.

# పెన్షన్ బెనిఫిట్స్ ప్రభుత్వ సొమ్ము కాదు!




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాల్లో కీలక భూమిక నిర్వహించింది తెలంగాణ ఉద్యోగ వర్గం. తెలంగాణ వస్తే మెరుగైన ఉద్యోగ జీవితం ఉంటుందని, ఆంధ్ర ఆధిపత్య వివక్షలు ఉండవని, వివిధ వర్గాలకు న్యాయబద్ధమైన సామాజిక వాటాలు ప్రత్యేక రాష్ట్రంలోనే పొందగలమని ఉద్యోగులు ఆశించారు. కానీ జరిగింది అందుకు విరుద్ధం. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను నిర్వీర్యం చేసింది. నెల నెలా మొదటి తారీఖున జీతాలు పొందడాన్ని కూడా ఒక డిమాండ్‌గా దిగజార్చిన దుస్థితికి నెట్టివేసింది. డీఏలు ఇవ్వకపోవడం, పీఆర్‌సీ అమలు చేయకపోవడం, పెన్షనర్ బెనిఫిట్స్‌ను పెండింగ్‌లో పెట్టడం, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను పాత పెన్షన్ స్కీమ్‌గా మార్చకపోవడం, హెల్త్‌కార్డులను ఉచితంగా ఇవ్వకపోవడం... ఇంకా అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఉద్యోగులను, పెన్షనర్స్‌ను ఇబ్బందులపాలు చేసినందుకు గత ప్రభుత్వం ఫలితం అనుభవించింది. ఇప్పటి ప్రభుత్వం కూడా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆరు డీఏలను ఇవ్వడం లేదు. పీఆర్‌సీ అమలును పట్టించుకోవడం లేదు. రిటైర్డ్ ఉద్యోగులు తాము ఉద్యోగంలో ఉన్నప్పుడు దాచుకున్న సొమ్మును ఇవ్వడం లేదు. పైగా పెన్షనరీ బెనిఫిట్స్ ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వాలనీ, ఒక్కో ఉద్యోగికి సగటున కోటి పైనే చెల్లించాల్సి వస్తున్నదనీ, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి ఇస్తున్నామనీ ముఖ్యమంత్రి వాపోతున్నారు!

ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చేది ఒక్క గ్రాట్యుటీ మాత్రమే. ఉద్యోగంలో చేరిన దగ్గర నుంచి రిటైర్ అయ్యేదాకా ఒక ఉద్యోగి తన జీతం నుంచి పైసా పైసా ప్రభుత్వం దగ్గర దాచుకున్న సొమ్మే జీపీఎఫ్, ఇన్సూరెన్స్, కమ్యూటేషన్ బెనిఫిట్స్. ఇవేమీ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే కానుకలు కావు. ఉద్యోగుల జీతం సొమ్ము వారికి ఇవ్వకుండా... 'ఎట్లా ఇచ్చేది? ఎక్కడ నుంచి అప్పులు తెచ్చేది? కోసినా ఒక్క పైసా లేదు, ఉచితాలు తీసి ఇవ్వాలా?' అని సమాజం ముందు ఉద్యోగులను బద్నాం చేయడం అన్యాయం. ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రజలను ప్రత్యర్థులుగా నిలబెట్టే ప్రయత్నం మంచిది కాదు.

ఉద్యోగులు దాచుకున్న సొమ్ము ఏమైంది? ఎటు మళ్లిస్తున్నారు? తెలంగాణ రాకముందు పెన్షనర్స్ పెండింగ్ బిల్స్ అంటూ లేకుండేది. ఒకటీ అరా డీఏలు పెండింగ్ ఉండేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక, ఆరు కరువు భత్యాలు పెండింగ్‌లో ఉన్నాయి! బహుశా దేశంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం మనదేనేమో! మిగతా ఏ రాష్ట్రంలోనూ ఈ దుస్థితి లేదు. ఉద్యోగులు కూడా ప్రభుత్వ యంత్రాంగంలో భాగమే. వారు లేకుండా ప్రభుత్వ వ్యవస్థలు పనిచేయవు. ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ పదవుల్లో ఒక్కరోజే ఉన్నా కూడా వారికి పెద్ద ఎత్తున జీతం, పెన్షన్ వస్తుంది. దీని మీద చర్చే ఉండది. ఉద్యోగుల లాగా వారు వారి జీతం నుంచి దాచుకునేది ఏమీ ఉండది. కానీ, ఉద్యోగులు ముప్పై నలభై ఏండ్ల పాటు పనిచేసి కూడబెట్టుకున్న సొమ్మును వారికి ఇవ్వడానికి ఇంత కాలయాపనా?! ఇంకోవైపు ప్రభుత్వ ధనమే తేరగా ఇస్తున్నట్లు ప్రచారం! ఇట్లా ఉద్యోగులను వేలెత్తి చూపే పద్ధతి ఇవ్వాల్టిది కాదు. గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల నుంచీ ఇదే జరుగుతున్నది.

పెన్షనర్లు దాచుకున్న సొమ్ము వారికి అందక ఈ రెండున్నరేళ్లలో డెబ్బయిమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. పిల్లల చదువులు, పిల్లల పెళ్లిళ్లు, సొంతింటి ఏర్పాట్లు, అప్పులు, అనారోగ్యాలు... ఇన్ని సమస్యల నుంచి దాచుకున్న జీపీఎఫ్, ఇన్సూరెన్స్, కమ్యూటేషన్ బెనిఫిట్స్‌తో బైటపడదామంటే ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి ఇవ్వకపోవడం వల్ల జరిగిన ఆత్మహత్యలు అవి.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరువు భత్యంగా ఇచ్చే డీఏ ప్రభుత్వ భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు. ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్ల నుంచి డీఏ ఇవ్వడం లేదు. ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదు అంటూనే, అనేక బహుళ ప్రాజెక్టులను చేపడుతున్నది.

గత దశాబ్దాల నుంచీ ఏ ప్రభుత్వాలూ పీఆర్సీలను సక్రమంగా అమలు చేసిన చరిత్ర లేదు. దానివల్ల వేతన సవరణ జరగడం ఆగిపోయి, కొత్త వేతనాలు అందడం లేదు. ఈ మధ్య క్యాష్‌లెస్ హెల్త్ కార్డుల విషయంలో కూడా బోర్డు ఏర్పాటు, రెఫరల్ హాస్పిటల్ లిస్ట్, కొత్త హెల్త్ కార్డులు ఇవ్వక మునుపే, ఆస్పత్రుల ఓపీ సేవలకు సంబంధించిన అంశాలను పూర్తి చేయకముందే హడావిడిగా ఇప్పటికి అయిదు నెలల నుంచి ఉద్యోగులు, పెన్షనర్స్ నుంచి ఒకటిన్నర శాతం (1.5శాతం) కట్ చేయడం దారుణం. అసలే బెనిఫిట్స్ రాక అల్లాడుతున్న పెన్షనర్ల పెన్షన్ నుంచి హెల్త్ కార్డులు రాకుండానే ఇలా కట్ చేయడం ఆపాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు అప్పుబడిన ఆరు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. పెన్షనర్స్ దాచుకున్న పెండింగ్ బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలి. పీఆర్‌సీని అమలు చేయాలి.

# వయోజనులు 103 కోట్లైతే, ఓటర్లు 88 కోట్లా?

అవునా?-- ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ దేశవ్యాప్తంగా అమలైనప్పుడు చట్టబద్ధమైన ఓటర్ల సంఖ్యకు సంభవించే మొత్తం నష్టానికి సంబంధించి మా తొలి అంచనాలపై చాలామంది ప్రతిస్పందన అది. ఒక సత్యాన్ని తెలుసుకున్నామన్న ఆశ్చర్యకరమైన భావన కొంతమంది స్పందనలో ధ్వనించగా మరి కొంత మంది ఆ ఏక పద ప్రశ్న రూప స్పందనలో మా అంచనాల పట్ల వ్యంగ్యాన్ని ధ్వనింపజేశారు. ఇదలా ఉంచి అసలు విషయానికి వద్దాం. బిహార్‌లో ఓటర్ జాబితాల నుంచి 65 లక్షల పేర్ల తొలగింపునకు సర్ దారితీసింది. ఆ ప్రకారం చూస్తే, దేశవ్యాప్తంగా దాదాపు పది కోట్ల మంది ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించేందుకు సర్ దారితీస్తుందని మేము అంచనా వేశాం. అయితే ఎవరూ మా మాటను విశ్వసించలేదు. అప్పటికీ మేము చేసిన హెచ్చరికల వల్లే బిహార్‌లో అంతిమ తొలగింపుల సంఖ్య చెప్పుకోదగిన స్థాయిలో తగ్గింది. సర్ అమలులో అసంగతాలపై మేము దేశ ప్రజలను అప్రమత్తం చేస్తూ వస్తున్నాము. ఇప్పుడు తుది గణాంకాలు వచ్చేశాయి. మొత్తం తొలగింపులు మేము ఊహించిన దానికంటే అత్యధికంగా ఉన్నాయి. దీనిపై మనం సత్వరమే మేల్కొనకపోతే మన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. ప్రధాన రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా సర్ ఓటర్ జాబితాల విడుదలను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) గతవారం పూర్తి చేసింది. నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల ముసాయిదా ఓటర్ జాబితాలను ఇంకా విడుదల చేయవలసి ఉన్నది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ--కశ్మీర్ రాష్ట్రాలలో సర్ ప్రక్రియ అమలు ఇంకా ప్రారంభం కాలేదు. అయినప్పటికీ దేశవ్యాప్త సర్ ఫలితాల ధోరణి స్పష్టంగా ఉంది. ముసాయిదా స్థాయిలో జరిగిన తొలగింపుల సంఖ్య 13 కోట్ల 37 లక్షలుగా ఉన్నది. ముసాయిదా జాబితాల విడుదల తరువాత మరికొంత మందిని జాబితాలలో చేర్చడం లేదా తొలగించడం సహజం కనుక సర్ అంతిమ జాబితాలలో తొలగింపుల సంఖ్య కొంచెం తక్కువగా ఉండవచ్చు. అదనపు చేర్పులు, సర్ ఇంకా ప్రారంభం కాని రాష్ట్రాలనూ పరిగణనలోకి తీసుకున్నప్పుడు భారత్ ఓటర్ జాబితాల నుంచి అంతిమ తొలగింపులు పన్నెండు కోట్లకు పైగా ఉండవచ్చునేది మా అంచనా. ఈ విషయాన్ని మరింత లోతుగా, విశాలంగా చూద్దాం. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో భారతదేశ ఓటర్ల సంఖ్య 98 కోట్లుగా ఉన్నది. అదే కాలంలో వయోజనుల సంఖ్య (99 కోట్లు)కు ఓటర్ల సంఖ్య ఇంచుమించు సమానంగా ఉన్నది. సర్ లాంఛనంగా ముగిసే నాటికి భారతదేశ వయోజన జనాభా అంచనా 103 కోట్లుగా ఉంటుంది, అంతిమ జాబితాలలోని ఓటర్ల సంఖ్య 88 కోట్లకు తగ్గిపోతుంది. వయోజన జనాభాకు, ఓటర్ల సంఖ్యకు మధ్య ఇంత పెద్ద వ్యత్యాసానికి కారణమేమిటో నిశితంగా చూడవలసిన అవసరమున్నది. ఆ భారీ వ్యత్యాసం రెండు అవకాశాలను సూచిస్తుంది: ఒకటి-- బహుశా జనాభా అంచనా భారీగా వేసి ఉండాలి. అంటే అధికారిక అంచనాలలో ఉన్నట్లుగా 145 కోట్లకు పైగా కాకుండా భారత జనాభా 125 కోట్ల లోపే ఉండి ఉండాలి. రెండు-- ఓటు వేసే వయసుగల 15 కోట్ల మంది యువత ఓటర్ జాబితాల నుంచి గల్లంతవడం. వీటిలో ఏది నిజం? ఏది నిజమైనప్పటికీ ఆ 'వాస్తవం' అక్షరాలా ఒక లజ్జాకర విషయమని చెప్పక తప్పదు. సర్ ప్రక్రియలో తొలగింపులు అన్నీ తప్పుడువేనని భావించనవసరం లేదు. ప్రస్తుత ఓటర్ జాబితాలలో లొసుగులు, నకిలీ పేర్లు చాలా ఉన్నాయి. కనుక తొలగింపులలో అత్యధిక భాగం న్యాయబద్ధమైనవేనని అంగీకరించాలి. అయినప్పటికీ మూడోవంతు తొలగింపులు సక్రమమైనవి కాకపోయినా ఓటర్ జాబితాలు తారుమారు కావడమనేది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాని స్థాయిలో జరిగిందనే వాస్తవాన్ని మనం గుర్తించాలి. ఓటు హక్కు ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల దాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేనివారు, అసలు ఓటు హక్కు అందుబాటులోకి రానివారిని కూడా పరిగణనలోకి తీసుకోవల్సివుంది. సర్‌కు పూర్వపు జాబితాలలో లేని అర్హులైన




ఓటర్లు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో చాలామంది పేర్లను సర్ ప్రారంభం కాకముందే జాబితాల నుంచి తొలగించారు. ఈ అవకతవకలన్నిటినీ సర్ సరిదిద్దలేదు. దీన్నిబట్టి వయోజన జనాభా సంఖ్యకు, ఓటర్ల సంఖ్యకు మధ్య భారీ వ్యత్యాసం ఎందుకు ఉన్నదో అర్థమవుతుంది. మరి ఆ వ్యత్యాసం సర్ తదుపరి దశలలో క్రమేణా తగ్గిందా? లేదు. లేకపోగా ప్రతి దశలోనూ ఓటర్ తొలగింపుల విస్తృతి, స్వభావం మరింత ప్రతికూల మార్పులకు లోనయ్యాయి. 'సర్'ను తొట్ట తొలుత బిహార్‌లో అమలుపరిచారు. అది తొలి మార్గదర్శక దశ. బిహార్‌కే పరిమితమైన ఆ దశలో ఓటర్ జాబితాల నుంచి తొలుత 65 లక్షల పేర్లను తొలగించారు.

# కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**-మధ్యాహ్న భోజన, స్కావెంజర్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి - సీఐటీయు**

ఆత్మకూరు సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి, మధ్యాహ్న భోజన, స్కావెంజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ లు అన్నారు. గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సీఐటీయు పట్టణ అధ్యక్షులు సద్దాం అధ్యక్షతన సీఐటీయు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్కీం వర్కరులందరికీ కనీస వేతనం అమలు చేయకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని మంచి లక్ష్యాలతో ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ పథకా న్ని పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు మాత్రం ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికు లకు, రూ. 26 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, కార్మికులకు కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెలవులు, మేటర్నిటీ లీవ్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సామక్క, లక్ష్మి బాయి, వరలక్ష్మి, ఇందిరమ్మ, మధ్యా హ్న భోజన, స్కావెంజర్ కార్మికులు ప్రభావతి, మరి యమ్మ, నాగమ్మ, మేరమ్మ, ఈశ్వరమ్మ, సిఐటియు ఉపాధ్యాక్షులు రణధీర్, నాయకులు సురేంద్ర, సుబ్బయ్య, రైట్ భాష, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో విద్యుత్ కోతలు దోమల బెడదతో అల్లాడుతున్న ప్రజలు

**-లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతను ఎత్తివేయాలి సిపిఎం**

నంద్యాల. సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

విద్యుత్ శాఖలో లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న, బాల వెంకట్ తెలియజేశారు గురువారం నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ సరింగా లేకపోవడం వల్ల రోడ్లపై నీళ్లు నిలువ ఉండటం వల్ల అక్కడ దోమలు చేరి ప్రజలకు కుట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అంటురోగాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు లేక ప్రజలకు పనులు లేక పూట గడవని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ అధికారులు లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు ను సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు కరెంటు కోతలతో పిల్లలు, వృద్ధులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న స్థానిక అధికార పార్టీ నాయకులు , విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారని అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరంతరం కరెంటు ఇస్తామని చెప్పి గద్దెనెక్కినటువంటి ప్రభుత్వం నిరంతరం రాత్రి సమయాల్లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో కోతలు విధించడం చాలా దుర్మార్గంగా ఉందని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహానికి గురికాకుండా విద్యుత్ అధికారులు కరెంటు కోతలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంజీవ రాయుడు రామకృష్ణుడు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు





**-రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు ఖ్యాతి తేవాలి.**

**-డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**

నంద్యాల సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన మమత, సాయి కిరణ్, నమృత్, సాయి, ఎంపికవ్వగా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరపున ఇంటర్నేషనల్ కు చెందిన విద్యార్థులు మమత, సాయి కిరణ్, నమృత్, సాయి పాల్గొన్నారన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. మార్కాపురం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికై గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు ఖ్యాతి తేవాలని క్రీడాకారులకు సూచించారు.

## చంద్రబాబు వివాహ వార్షికోత్సవం సందర్భంగా విరాళం



భీమవరంసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

సీఎం నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరగాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం నియోజకవర్గం తోలేరు గ్రామ పంచాయతీ పడమటిపాలెం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ ఆలయాన్ని డా. గంటా త్రిమూర్తులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, ఆలయ అభివృద్ధి కోసం రూ.25 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు.ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా పెంపొందాలని ఆకాంక్షించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అన్ని స్థానాల్లో ఘన విజయం సాధించి, ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వేంద్ర లీలాకృష్ణ, క్లస్టర్ -2 కో కన్వీనర్ కదలి వాసు,యలమంచిలి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి వెంకటేశ్వరావు, కాపా అమర్ బాబు, వీరవల్లి సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## 53 రోజుల చీకటి రోజుకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**-నిజం గెలిచింది.... తోట.సీతారామలక్ష్మి....**

భీమవరం సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం;



చంద్రబాబు నాయుడు రిమాండ్ లో ఉన్న 53 రోజులకు గుర్తుగా బుధవారం రాత్రి భీమవరం టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కొవ్వొత్తులు,దీపాలు వెలిగించి నిరసన విజయ ప్రదర్శనలు చేపట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ చంద్రబాబు జైల్లో గడిపిన 53 రోజులకు ప్రతీకగా 53 కొవ్వొత్తులు వెలిగించామని, ఆనాడు చేపట్టిన “నిజం గెలవాలి” ఉద్యమానికి ప్రతిఫలంగా, 2024 ఎన్నికల్లో కూటమి భారీ విజయంతో “నిజం గెలిచింది, ప్రజాస్వామ్యం నిలిచింది”మూడేళ్ల క్రితం గొడ్డలి పార్టీ ఇదే రోజు అర్ధరాత్రి నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు నిర్బంధించి జైల్లో పెట్టడంపై భీమవరం నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ధ్వజమెత్తారు. చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుతో వేధించిన ప్రపంచంలోని తెలుగు వారంతా చంద్రబాబుకి అండగా ఉండి నిజం గెలవాలని నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భీమవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 53 జ్యోతులను వెలిగించి సంఘీభావాన్ని వ్యక్తంచేశారు. భీమవరం పట్టణ టిడిపి కార్యాలయం వద్ద మరియు టిడిపి కార్యకర్తలు నాయకుల ఇళ్ల వద్ద జ్యోతులను, కొవ్వొత్తులను వెలిగించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# వినాయక చవితి మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి డీఎస్పీ రఘువీర్ విష్ణు

భీమవరంసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

త్వరలో రానున్న పండుగల సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణపై స్థానిక డీఎస్పీ రఘువీర్ విష్ణు పలు కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. ఉత్సవ నిర్వహకులు ఖచ్చితంగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ రఘువీర్ విష్ణు మాట్లాడుతూ, విగ్రహాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ నిర్దేశిత ఫార్మాట్ ప్రకారం ‘సింగిల్ విండో’ విధానంలో పోలీసుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఉత్సవాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా పలు ఆంక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాల్లో డీజే (ఐజీ)ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాం. ఎవరికీ డీజేలకు అనుమతి లేదు. కేవలం చిన్న బాక్స్ మైకులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు .మైకుల శబ్ద తీవ్రత 30 డెసిబుల్స్ మించకూడదు. ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు మాత్రమే మైకులు ఉపయోగించాలి. రాత్రి 9:00 గంటల తర్వాత మైక్ వాడకంపై పూర్తి నిషేధం అని తెలిపారు. ట్రాఫిక్‌కు ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించేలా ప్రధాన రోడ్లపై, రద్దీ కూడళ్లలో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు. భక్తుల దర్శనానికి ఇబ్బంది లేకుండా ప్రాపర్ క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారుమండపాల్లో దీపాలు, విద్యుత్ వైరింగ్ మరియు బాణాసంచా కాల్చే విషయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . ముందస్తుగా ఫైర్ డిపార్ట్మెంట్‌కు సమాచారం అందించాలన్నారు మండపాల వద్ద రాత్రి వేళల్లో ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా కాపలా ఉండాలి. ఇతర మతాల ప్రార్థనా మందిరాల వద్ద ఎలాంటి సున్నితమైన సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు వహించాలి. ఉత్సవ ప్రాంగణాల్లో భక్తిభావం ఉట్టిపడేలా ఆధ్యాత్మిక వాతా వరణాన్ని కాపాడాల్సిన భాద్యత ఉండదన్నారు. సోషల్ మీడి యాలో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులను ప్రజలు గుడ్డిగా నమ్మవద్దని కోరారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను (SHO) సంప్రదించాలని డీఎస్పీ సూచించారు.





VARTHA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

-ప్రతి ఏడాది వేలాది విగ్రహాలు అందించడం అభినందనీయం... ..
-భీమవరం జైత్ర మీడియా సొల్యుషన్స్ ఆధ్వర్యంలో "5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమ లను" పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి...



భీమవరం సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు సమిష్టగా కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జైత్ర మీడియా సొల్యుషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీభగవాన్ ట్రేడర్స్ ఆధ్వరంలో "5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమ"లను జెపి రోడ్డులోని శ్రీభగవాన్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లచేతుల మీదుగా పంపిణి చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతిక్షణం వాతావరణ కాలుష్యంతో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల వాయువు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును అభినందించారు. మాజీ ఎంపీ సీతారామలక్ష్మి మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆ చవితి వేడుకలకు వేలాది విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ యర్రంశెట్టి శివకృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, జైత్ర బిజినెస్ సొల్యుషన్స్ సంస్థ గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆదిత్య శ్రీనివాస్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, యర్రంశెట్టి లక్ష్మణ్, ఆకుల కృష్ణ, యలమంచిలి శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్, ఆదిత్య స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పేదల ఆరోగ్య భద్రత తోట సీతారామలక్ష్మి

భీమవరం సెప్టెంబరు 10 వార్త సాక్ష్యం



భీమవరం నియోజకవర్గలోని పేద ప్రజలు అనారోగ్యంతో చేయిం చుకున్న శస్త్ర చికిత్సలకు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేదల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేశారని భీమవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో 51 మందికి 33 లక్షల రూపాయల సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను తోట సీతారామలక్ష్మి టీడీపీ నాయకులతో కలిసి దరఖాస్తు దారులకు అందించారు. ఈ సందర్భంగా ఏపీ కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదల ఆరోగ్యా భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ అనారోగ్యంతో శాస్త్ర చికిత్సలు చేయించుకున్న పేదలందరికీ తోట సీతారామలక్ష్మి సిఫారసుతో త్వరితిగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి వీరవాసరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ కార్పొరేషన్ డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ నాగబాబు మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసుపాదం విజ్జురోతు రాఘవులు క్లస్టర్ ఇంచార్జీలు యరకరాజు గోపాలకృష్ణరాజు కడలి వాసు పడమట సోమేశ్వరరావు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు పంజా తాతయ్య నాయుడు చింతా కనకయ్య సయ్యద్ నసీమాబేగం మల్లుల పరమేశ్వరరావు గొల్తి గణపతి యూనిట్ బూత్ కన్వీనర్లు వార్డ్ గ్రామ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందిస్తాం





-ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ ఏ. బేబీ
-పట్టణంలో 11వ వార్డులో నూతన బోరు ప్రారంభించిన మున్సిపల్ అధికారులు
-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో ప్రజలకు త్రాగునీరు

ఆత్మకూరు సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

పట్టణ ప్రజలకు పురపాలక సంఘం శాఖ ఆధ్వర్యంలో త్రాగునీరు అందించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుందని ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ ఏ. బేబి అన్నారు గురువారం పట్టణంలోని 11వ వార్డు పరిధిలో సంత మార్కెట్ దగ్గర శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించిన మంచినీటి బోరను ప్రారంభించారు ముందుగా టిడిపి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, 11వ వార్డు ఇంచార్జి అమ్మల్ల మోటార్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన బోరు ద్వారా మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నూతన బోర్లు వేయడం జరుగుతుందని అన్నారు పట్టణ ప్రజలు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటిని వృధా చేయకుండా ఆదా చేసే విధంగా ప్రజలు అవగాహన కల్పించుకోవాలని సూచించారు పట్టణంలో నూతన ంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు విద్యుత్ దీపాలు వార్డులో పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా మున్సిపల్ అధికార యంత్రాంగం పనిచేస్తుందని పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు ప్రజా సమస్యలను దృష్టిలో తక్షణమే మంచినీటి సమస్యలు పరిష్కార మార్గం చూపించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పట్టణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు వీరి వెంట మైనార్టీ సోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి

-పాములపాడు ఏఎస్ఐ షేక్. నూర్ మహమ్మద్

ఆత్మకూరు సెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం



ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ " శక్తి యాప్ టీం " ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ,సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు,ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణ లో గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు, మహిళల ఉపాధ్యాయ నీయులకు " శక్తి యాప్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్ఐ షేక్.నూర్ మహమ్మద్ మాట్లాడుతూ బాలికల, మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ఉపయోగాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఏదైనా ప్రమాదం ఉంటే వెంటనే వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి, బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తున్నట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ..ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్,ఏపీకి ఫైల్స్ లాంటివి ఏదన్నా సెల్ ఫోన్ వాట్సప్ లకు ఎవరైనా లింక్ మెసేజ్లు పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ వాటి ద్వారా వారికీ జరిగే ఆర్థిక నష్టాలను గురించి కూడా తెలిపి,వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లలో శక్తీ యాప్ డౌన్ లోడ్ చేసుకొని అత్యవసర సమయాలలో శక్తీ యాప్ ను ఎలా వాడాలి, దానీ ఉపయోగాల గురించి తెలుపడమే కాకుండా శక్తీ యాప్ ను వారి సెల్ ఫోన్ లలో డౌన్లోడ్ చేయించి ఎవరైనా మీకు ఇబ్బంది పెట్టినట్లయితే అధైర్య పడకుండా మీకు రక్షణ గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన " శక్తీ యాప్ " ను ఉపయోగించి 112 కు గానీ 1098 కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం పొందవచ్చు అని అవేర్నెస్ చేసినాము. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న మైనర్ విద్యార్థులు ఎవరు కూడా మోటార్ సైకిల్ ను నడపడానికి ఇవ్వద్దని తెలియజేశారు మీ ఇంట్లోని మోటార్ సైకిళ్లను నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు రక్షణగా " హెల్మెట్ " పెట్టుకొని ప్రయాణం చేయాలని హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి మరియు ఎవ్వరూ కూడా మీ ఇంట్లోని వారు మీ భర్త, కొడుకు, అన్నా, తమ్ముడు, మేనమామ లు ఎవ్వరైనా సరే మద్యం త్రాగి వాహనా లను నడపవద్దని చెప్పమని సూచిస్తూ...త్రాగి వాహనం నడిపితే పోలీసులకు చిక్కి కేసు పెడితే కోర్టు వారు 10 వేల రూపాయలు ఫైన్ లేదా జైలు శిక్ష ను విధిస్తారు అని చరక కాలనీ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల నేతలకు ఘన సన్మానం

-పెన్షనర్ల మరిన్ని సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం
-ఏపీ జేఏసీ తాలూకా అధ్యక్షుడు సాజిద్ భాష

ఆత్మకూరు సెప్టెంబరు 10 వార్త సాక్ష్యం



ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేసి పలు కీలక నిర్ణయాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగ సంఘాల నాయకులను గురువారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. ముందుగా పెన్షనర్ల భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో తాలూకా ఉద్యోగ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఎస్. సాజిద్ బాషా, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు జి.కొండయ్య, పూర్వ అధ్యక్షుడు బి. అచ్చయ్య, కోశాధికారి వై. నాగప్పలను, విశ్రాంత పశువైద్య సూపరింటెండెంట్ ఓ.మూర్తుజా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాజిద్ బాషా మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సంఘాల నాయకులు ఐక్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో జరిగిన చర్చల్లో ఉద్యోగ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు అంశాలపై సానుకూల నిర్ణయాలు సాధించామని పేర్కొన్నారు.వేతన సవరణ సంఘం ఏర్పాటు రెండు విడతల కరువు భత్యం విడుదల అదనపు క్వాంటం పెన్షన్ పెంపు ఒక విడత సరెండర్ సెలవు నగదు చెల్లింపు ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపు వంటి కీలక అంశాలపై నిర్ణయాలు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అదనపు క్వాంటం పెన్షన్ పెంపును పునరుద్ధరించడం పెన్షనర్లకు ఎంతో ప్రయోజనం చేకూర్చే అంశమని తెలిపారు.రాబోయే రోజుల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లను కలుపుకొని మరిన్ని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సాజిద్ బాషా ఈ సందర్భంగా తెలియజేశారు.30 శాతం మధ్యంతర భృతి మెరుగైన వేతన సవరణ ఆర్థిక బకాయిల విడుదల తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉద్యోగ వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అత్యధిక స్థానాల్లో జనసేన పోటీ పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి

తాడేపల్లిగూడెం సెప్టెంబరు 10 వార్త సాక్ష్యం



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి ప్రకటించారు. నియోజక వర్గం పెంటపాడు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం మండలం జనసేన పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి మాట్లాడుతూ నియోజకవర్గం లో జనసేన పార్టీ చాలా బలం గా ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధిస్తోందన్నారు. నియోజకవర్గంలో ఒకప్పటి పార్టీ పరిస్థితిని, నేటి పరిస్థితిని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. దానికి అనుగుణంగా గ్రామా లలో జనసేన పార్టీ శ్రేణులు సంసి ద్ధం కావాలని బాబి సూచిం చారు. సమావేశంలో ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొణతాల వెంకటరావు, ద్వారకాతిరుమ ల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ కసిరెడ్డి మధులత, ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, పార్టీ నాయకులు కొనకళ్ళ హరనాథ్, చేకూరి జగత్ సోమశేఖర్ (పండు), దర్శిపర్రు సొసైటీ చైర్మన్ పాలూరి భూపాల్, పలువు రు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి వైసీపీ సన్నద్ధం





-పార్టీ నియోజక వర్గం ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు

తాడేపల్లి గూడెంసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొ నేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు పిలుపునిచ్చారు. నియోజక వర్గం పెంటపాడు మండలం పడమర విప్పర్రు లో స్థానిక సంస్థల ఎన్నికలపై మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో రఘురామ్ నాయుడు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించా రు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకు ని పార్టీ శ్రేణులను సమాయ త్తం చేయడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల్లో అనుస రించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీని మరింతగా బలోపేతం చేయాలని, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పనితీరుపై రాష్ట్ర ప్రజలు విరక్తి చెందారన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ప్రజలు విసుగు చెందారని, మోస పూరిత హామీలు నమ్మి మోసపోయామని బాధపడు తున్నారని చెప్పారు. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అభివృద్ధిని ప్రక్కన పెట్టి సంపాదనే ధ్యేయంగా కూటమి నాయకులు పనిచేస్తున్నారని ఆరోపిం చారు. మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడతుం దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త పార్టీ కార్యక్రమా లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తల మధ్య సమన్వ యం పెంచుకోవడంతో పాటు, ప్రజలతో నిరంతరం మమేక మై పార్టీ కార్యక్ర మాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి గ్రామ సీనియర్ నాయకులు కోసూరి వెంకట రాజు, కోసూరు చంటి రాజు, పెంటపాడు మండల అధ్యక్షులు కైకాల శ్రీనివాస్ గ్రామ నాయకులు బోనం వీరయ్య, తెంటూ గోపి సంపత్ రావు కృష్ణారావు, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, కలిసేటి తాతారావు రెడ్డి సూరిబాబు, రూరల్ మండల అధ్యక్షులు చిట్టూరి బాపన్న, నల్లమిల్లి అంజిరెడ్డి, బండి నరసింహా, తానేటి అజయ్ గోకా వెంకటేశ్వరరావు, బూడి దుర్గ ప్రసాద్, ద్వారంపూడి కిరణ్ రెడ్డి, చామన సూర్యచంద్రరావు, పునుగు పుల్లయ్య పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మంగళగిరి ఎంవీఐ కార్యాలయం

-ఏజెంట్లతో వెళ్తేనే పనులు

-లేకుంటే కొర్రీలతో కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది




మంగళగిరిసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

ప్రజలకు సులభంగా సేవలు అందించాల్సిన చోట, మధ్యవర్తులు (ఏజెంట్లు) ఆధిపత్యం పెరిగిపోవడంతో, నేరుగా వెళ్లే సాధారణ వ్యక్తుల పనులు రోజులు, వారాలు పట్టే పరిస్థితి ఏర్పడింది. నేరుగా వెళ్లిన ప్రజల పనులు నిబంధనల పేరుతో అధికారులు చేయడం లేదు. అదే పని కోసం ఏజెంట్ ద్వారా వెళితే క్షణాలలో అధికారులు సంతకాలు చేస్తున్నారు. మంగళగిరి ఎంవీఐ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు ప్రత్యేక కథనం ఇది..మంగళగిరి రవాణా శాఖ కార్యాల యంలో సామాన్య ప్రజలకు సేవలు అందడంలో తీవ్ర అవినీతి ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంవీఐ కార్యాలయంలో ప్రతి పనిని ఏజెంట్ల ద్వారా వెళ్తేనే చేస్తున్నారు. ఐదు మండలాలకు చెందిన ప్రజలు అవస రాల నిమిత్తం అక్కడికి రావాల్సి ఉంటుంది.ఎంవీఐ, ఏఎంవీఐతో పాటు పలువురు సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలకు సులభంగా సేవలు అందించాల్సిన చోట, మధ్యవర్తులు (ఏజెంట్లు) ఆధిపత్యం పెరిగిపో వడంతో నేరుగా వెళ్లే సాధారణ వ్యక్తుల పనులు రోజులు, వారాలు పట్టే పరిస్థితి ఏర్పడింది. నేరుగా వెళ్లిన ప్రజల పనులు నిబంధనల పేరుతో అధికారులు చేయడం లేదు. అదే పని కోసం ఏజెంట్ ద్వారా వెళితే క్షణాలలో సంతకాలు చేస్తున్నారు.

**-ఏజెంట్ల ద్వారా వెళితేనే పనులు...**

డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్ తో పాటు పలు పనుల కోసం కార్యాలయానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే పనులను ఏజెంట్ల ద్వారా చేయించుకుంటే గంటల్లోనే పూర్తవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి."ఏజెంట్‌కు డబ్బు ఇస్తే ఫైల్ కదులుతుంది... లేదంటే అదే ఫైల్ రోజులు పడుతుంది" అని ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆన్ లైన్ సేవలు అమలు చేసినా ఎంవీఐ కార్యాలయంలో ఏజెంట్ల ద్వారా పనులు జరుగుతు న్నాయి. కొందరు బ్రోకర్లు దుకాణాలను ఏర్పాటు చేసుకుని ప్రజలను ఆకర్షించడం సాధారణంగా మారింది. కొత్తగా వచ్చే వారిని 'మీ పని వెంటనే చేస్తాం'అంటూ ఒప్పించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం.ఈ బ్రోకర్లకు కొందరు సిబ్బంది మద్దతు ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**-ఆన్‌లైన్ సేవలు ఉన్నా ప్రయోజనం లేదు**

ప్రభుత్వం చాలా సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినా, టెక్నికల్ సమస్యలు, అవగాహన లోపం కారణంగా ప్రజలు మళ్లీ కార్యాలయానికి రావాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని బ్రోకర్లు అవకాశంగా మార్చుకుని దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏజెంట్లు అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. ఏజెంట్లకు రవాణా శాఖ అధికారుల ప్రోత్సహం ఉండడంతో అవినీతి పెరిగిపోతుంది.

**-ఫీజులు ఒకటి -- వసూళ్లు మరొకటి..**

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు ఒకవైపు ఉండగా, ఏజెంట్ల ద్వారా చేయించుకుంటే రెట్టింపు నుంచి మూడు రెట్లు వరకు వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ప్రత్యేకంగా లైసెన్స్, ఫిట్‌నెస్ వంటి పనుల్లో ఈ అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచా రం. రవాణా శాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ, ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదు. ఎంవీఐ కార్యాలయంలో పర్యవేక్షణ చేయవలసిన జిల్లా స్థాయి అధికారులు వారి మామూళ్ల ను వారు అందుకుంటూ మిన్న కుండి పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయం అవినీతి కేంద్రంగా మారితే ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటుంది. మంగళగిరి ఎంవీఐ కార్యాలయంలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పారదర్శకత తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు







ప్రత్తిపాడుసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

ఏలేశ్వరం మండలంలో మర్రివీడు, తూర్పులక్ష్మీపురం, తిరుమాలి గ్రామాలలో ఉద్యానవన శాఖ అధికారిని కే దివ్యశ్రీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల యజమాన్యం,సస్యరక్షణ చర్యలు,యాంత్రికరణ ఉపయోగాలు,వెదురు సాగిపై రైతు రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి,జిల్లా ఉద్యానవన అధికారి టి.వీర సిరిల్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పామాయిల్ తోటలు వేయడం ద్వారా లాభాలు పొందవచ్చునని అన్నారు. విస్తారంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని రైతులని కోరారు.ఆయిల్ పామ్ తోటలకు ప్రభుత్వం 100% రాయితీ ద్వారా మొక్కలు రైతులకు అందిస్తుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు 21000/- ఎరువులు నిమిత్తం ప్రభుత్వం రాయితీ అందచేస్తుందని తెలిపారు. అంతర పంటలు సాగు చేసినట్లయితే మొదటి నాలుగు సంవత్సరాలకు హెక్టార్ కు 21000 ప్రభుత్వ రాయితీ అందిస్తుందని తెలిపారు.7 సంవత్సరాలు దాటిన తోటల్లో కోకో పంటను అంతర పంటగా సాగు చేసుకోవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ తోటలలో వెర్మికంపోస్ట్ యూనిట్ నిర్మించుకంటే 15000/- రాయితీ అందిస్తుందని తెలిపారు.యాంత్రీకరణ లో భాగంగా చాఫ్ కట్టర్,హార్వెస్టింగ్ పోల్స్ పై రాయితీ అందిస్తుందని తెలిపారు.SC,ST కేటగిరీ లో కనీసం 2.5 ఎకరాలు ఉన్న రైతులు బోర్ కొట్టించుకొని ఆయిల్ పామ్ వేసుకుంటే 50000/-రాయితీ వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ మండ్రి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహమూర్తి, నాయకులు ఓలిపల్లి శ్రీకాంత్, సిహెచ్ బుజ్జి,సూతి వీర ప్రభాకర్, నీలి వీరభద్రరావు, పసల నాగేశ్వరరావు,కోరుకొండ నూక రాజు, హెచ్ ఓ బి నిఖిల్,సిబ్బంది ఏ నిఖిల్ వెంకట సాయికుమార్,పి సువర్ణలత,బి పుష్పలత,సిహెచ్ గణేష్,రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులుగా పనిచేద్దాం రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాము లవుదాం - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు









-8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం అమరావతి నుండి...

భీమవరంసెప్టెంబర్ 10 వార్త సాక్ష్యం

ప్రజల కోసం అంకితభావంతో, ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేసి ప్రజా సేవకులుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు పిలుపు నిచ్చారు. సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తూనే, ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అమరావతిలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. గత 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలు, నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష చేసుకుని మరింత వేగంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి కలెక్టర్ల సదస్సులో లీడర్‌షిప్ అంశంపై ప్రత్యేకంగా చర్చిం చాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా గత 27 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రూ.1.40 లక్షల కోట్లను సంక్షేమానికి,
రూ.1.50 లక్షల కోట్లను అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం 'రాయలసీమ రైజింగ్', 'కోస్తాంధ్ర భవిష్యత్‌కు కొత్త పుంతలు', 'ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు' వంటి కార్యక్ర మాలను చేపట్టినట్లు వివరించారు.హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్--1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తి చేసి రాజధానిని గుంటూరు, విజయవాడ నగరాలతో అనుసంధానం చేశామని తెలిపారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, భౌగోళిక అసమానతల కారణంగా నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాలకు సమర్థవంతంగా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. గోదావరి--కావేరి--మహానది--గంగా నదులను అనుసం ధానం చేసి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయ గలిగితే దేశ అభివృద్ధి మరింత వేగవం తమ వుతుందని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నీటి సంరక్షణ, భద్రత కోసం చేస్తున్న కృషిని గుర్తించి తనను 'వాటర్‌మ్యాన్'గా అభివర్ణించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి 36 ప్రాజెక్టులను చేపట్టేందుకు క్యాలెండర్‌ను రూపొందించామని, నిర్దేశించిన గడువులోగా వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు అధికారులు అందించిన తోడ్పాటుతో రాష్ట్రంలో పలు విజయాలను సాధించ గలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు సాధించిన విజయాలు ఒక్కరి వల్ల మాత్రమే సాధ్యమైనవి కావని, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి కృషితోనే సాధ్యమయ్యా యని అన్నారు.ఇది ఎవరి వ్యక్తిగత విజయం కాదు.. టీమ్ సక్సెస్ అని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుండి నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్లు సదస్సు లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, జిల్లా సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి. మోహన్ రాజు, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక అధికారి వై దోసిరెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి బి. పిచ్చియ్య, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి. శ్రీ లక్ష్మీ, సి పి ఓ కె. శివ పార్వతి, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి ఎ. వెంకట లక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణా కుమారి, జిల్లా వెన్నుకుబడిన తరగతుల సంక్షేమ అధికారి ఏ వి సూరిబాబు,జిల్లా హ్యాండ్ లూమ్ అధికారి.అప్పారావు, పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి, జిల్లాసహకార శాఖ అధికారి మురళి కృష్ణ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ. వెంకట అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

# బిజినెస్

## ఆన్‌లైన్ కస్టమర్లకు గుడ్ న్యూస్.. ఏడు కీలక మార్పులు!




ఆన్‌లైన్ ద్వారా షాపింగ్ చేసే వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం, పారదర్శకతను పెంచడం కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'వినియోగదారుల పరిరక్షణ (ఈ–కామర్స్ సవరణ) నిబంధనలు, 2026' ని ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయిఈ నిబంధనల్లో ఆన్‌లైన్ షాపర్లు తెలుసుకోవాల్సిన 7 ముఖ్యమైన మార్పులు నిజమైన డిస్కౌంట్ ధరల వివరాలు, ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా వస్తువుపై డిస్కౌంట్ ప్రకటించినప్పుడు, సవరించిన ధరతో పాటు దానికి ముందు ఉన్న 'అసలు ధర' ను స్పష్టంగా చూపించాలి. డిస్కౌంట్ ప్రకటించడానికి ముందస్తుగా గడిచిన 30 రోజులలో ఆ వస్తువు విక్రయించిన అత్యంత తక్కువ ధరనే అసలు ధరగా పరిగణించాలి.సెర్చ్ రిజల్ట్స్‌ను మేనిపులేట్ చేయడానికి వీల్లేదుయూజర్లు ఒక వస్తువు కోసం వెతికినప్పుడు ప్లాట్‌ఫామ్‌లు తప్పుదోవ పట్టించేలా సెర్చ్ ఫలితాలను కావాలని మార్చడం లేదా ర్యాంకింగ్‌ను ప్రభావితం చేయడం నిషేధం. స్పాన్సర్డ్ ప్రొడక్ట్స్‌పై స్పష్టత ఏదైనా ఉత్పత్తి ప్రకటన ద్వారా సెర్చ్ రిజల్ట్స్‌లో నిలిస్తే, దానిని 'స్పాన్సర్డ్' అని స్పష్టంగా సూచించాలి. దీనివల్ల వినియోగదారులు సాధారణ ఫైండింగ్స్‌కు, డబ్బు చెల్లించి చూపించే ప్రమోషనల్ ప్రొడక్ట్స్‌కు తేడాను సులభంగా గుర్తించగలరు. 'డార్క్ ప్యాటర్న్స్'పై కఠిన ఆంక్షలు వినియోగదారులను మోసం చేసేందుకు లేదా బలవంతంగా కొనుగోలు చేయించేందుకు ఉపయోగించే డిజిటల్ ట్రిక్స్ ('డార్క్ ప్యాటర్న్స్') ని నిరోధించేందుకు 2023 మార్గదర్శకాలను తప్పనిసరి చేశారు.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2026 తేదీలు వచ్చేశాయ్!

ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్, వినియోగదారులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే తన వార్షిక 'బిగ్ బిలియన్ డేస్' సేల్ తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ మెగా షాపింగ్ ఫెస్టివల్ ఈ ఏడాది అక్టోబర్ 9వ తేదీన ప్రారంభం కానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు ఒక రోజు ముందుగానే, అనగా అక్టోబర్ 8 నుంచే ఈ సేల్ అందుబాటులోకి వస్తుంది. సాధారణ వినియోగదారులు అక్టోబర్ 9 నుంచి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అయితే, ఈ సేల్ ఎప్పుడు ముగుస్తుందనే విషయాన్ని సంస్థ ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి విక్రయాలు సుమారు రెండు వారాలు ఆలస్యంగా ప్రారంభం కానుండటం గమనార్హం. గతేడాది ఈ సేల్ సెప్టెంబర్ 23న మొదలైంది. ప్రాథమికంగా కొన్ని ఆఫర్ల వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులతో జరిపే కొనుగోళ్లపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభించనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు ప్రత్యేకంగా 12 శాతం వరకు బ్యాంక్ ఆఫర్ ఉంటాయని సంస్థ తెలిపింది. వీటితో పాటు ప్రైస్ క్రాష్, బీబీడీ స్పెషల్,




స్టీల్ డీల్, డబుల్ డిస్కౌంట్, రష్ అవర్స్ వంటి పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు ఉంటాయని పేర్కొంది. సేల్ ప్రారంభ తేదీ దగ్గరపడే కొద్దీ పూర్తిస్థాయి ఆఫర్ల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## యాపిల్ సంచలనం- వచ్చేసింది తొలి ఫోల్డబుల్ ఐఫోన్ డ్యుయో!

టెక్నాలజీ దిగ్గజం యాపిల్ ఎట్టకేలకు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. కాలిఫోర్నియాలోని కుపర్టినోలో జరిగిన 'సర్‌ప్రైజ్ అండ్ షైన్' ఈవెంట్‌లో తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యుయో'ను ఆవిష్కరించింది. కొత్త సీఈవో జాన్ టెర్నస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఫోన్ డ్యుయోతో పాటు ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా విడుదల చేసింది.ఐఫోన్ డ్యుయో పుస్తకంలా మడతపెట్టే డిజైన్‌తో వస్తోంది. మడిచినప్పుడు 5.4 అంగుళాల బయటి డిస్‌ప్లే, తెరిచినప్పుడు 7.6 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ డిస్‌ప్లేతో ఇప్పటివరకూ ఇదే అతిపెద్ద ఐఫోన్ స్క్రీన్‌గా నిలిచింది. శక్తివంతమైన ఎ20 ప్రో చిప్, డ్యుయల్ బ్యాటరీ సిస్టమ్‌తో వస్తున్న ఈ ఫోన్ 'ఈసిమ్'కు మాత్రమే సపోర్ట్ చేస్తుంది. 48ఎంపీ మెయిన్ కెమెరా, 48 ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా దీని ప్రత్యేకతలు. 256 జీబీ బేస్ మోడల్ ధర 1,999 డాలర్లు (సుమారు రూ. 1.66 లక్షలు)గా ఉండగా, యాపిల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన ఫోన్‌గా నిలిచింది. అక్టోబర్ 16 నుంచి ప్రీ–ఆర్డర్లు ప్రారంభమై, అక్టోబర్ 23 నుంచి మార్కెట్లో అందుబాటులోకి రానుంది.ఈ



కార్యక్రమంలో ఐఫోన్ 18 ప్రో, 18 ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా లాంచ్ చేశారు. ఇవి కూడా ఎ20 ప్రో చిప్, మెరుగైన 48 ఎంపీ కెమెరా, మెరుగైన బ్యాటరీ లైఫ్‌తో వస్తున్నాయి. ఐఫోన్ 18 ప్రో ప్రారంభ ధర 1,199 డాలర్లు కాగా, ప్రో మ్యాక్స్ ధర 1,299 డాలర్ల నుంచి మొదలవుతుంది. వీటి ప్రీ–ఆర్డర్లు సెప్టెంబర్ 12న ప్రారంభమై, సెప్టెంబర్ 18 నుంచి అమ్మకానికి రానున్నాయి.వీటితో పాటు కొత్త హెల్త్ ఫీచర్లతో యాపిల్ వాచ్ సిరీస్ 12, యాపిల్ వాచ్ అల్ట్రా 4, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో ఎయిర్‌పాడ్స్ 5ను కూడా కంపెనీ పరిచయం చేసింది.

## హర్షిత్ రాణాకు గాయం- రెండు కీలక టోర్నీలకు యశ్ ఠాకూర్!

ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. పేసర్ హర్షిత్ రాణా గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో యశ్ ఠాకూర్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ గురువారం ప్రకటించింది. ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌తో పాటు 2026 ఆసియా క్రీడల్లోనూ హర్షిత్ స్థానాన్ని యశ్ భర్తీ చేయనున్నాడు. సెప్టెంబర్ 7న మ్యాచ్ సిమ్యులేషన్‌లో బౌలింగ్ చేస్తుండగా హర్షిత్‌కు 'రెక్టస్ ఫెమోరిస్ స్ట్రెయిన్' ఏర్పడింది. అంతకుముందు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతడు రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. కోలుకుంటున్న సమయంలో ఈ గాయం కావడంతో ఆఫ్ఘనిస్థాన్ సిరీస్, ఆసియా క్రీడలకు అతడిని తప్పించారు. ఈ ఏడాది హర్షిత్ గాయాలతో పలుమార్లు ఇబ్బందిపడ్డాడు. మోకాలి గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన అతడు శస్త్రచికిత్స తర్వాత ఐపీఎల్ 2026లోనూ ఆడలేకపోయాడు. జూన్‌లో పునరాగమనం చేశాడు. జులైలో ఇంగ్లాండ్ పర్యటనలో తొడ కండరాల గాయంతో మళ్లీ విరామం తీసుకున్నాడు. ఇక యశ్ ఠాకూర్ జులైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. రెండు మ్యాచ్‌లు ఆడిన అతడు ఒక్కో మ్యాచ్‌లో రెండేసి వికెట్లు తీశాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలో జరగనుంది. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి జపాన్ లోని ఐచి–నాగోయాలో




ప్రారంభం కానున్నాయి. భారత జట్టు క్వార్టర్ ఫైనల్‌ను సెప్టెంబర్ 28న ఆడనుంది. హర్షిత్ స్థానంలో రెండు జట్లలోనూ యశ్ ఠాకూర్‌కు చోటు దక్కింది.భారత్‌కు 2026 ఆసియా క్రీడల్లో నేరుగా క్వార్టర్ ఫైనల్ బెర్త్ లభించింది. ఎందుకంటే భారత్ 2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్‌లో స్వర్ణ పతకం సాధించి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఐసీసీ ర్యాంకింగ్ కారణంగా, ఈ టోర్నమెంట్ ఫార్మాట్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు నేరుగా క్వార్టర్‌ఫైనల్ అవకాశం ఇచ్చారు. అందువల్ల భారత్ గ్రూప్ మ్యాచ్‌లు ఆడకుండా సెప్టెంబర్ 28న నేరుగా క్వార్టర్‌ఫైనల్ ఆడనుంది. ఆఫ్ఘనిస్థాన్ టీ20లకు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశ్ ఠాకూర్. బుమ్రా, నితీశ్, వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌కు లోబడి అందుబాటులో ఉంటారు.

## 47 ఏళ్ల వయసులో ఇమ్రాన్ తాహిర్ అద్భుతం.. టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర!

వయసు కేవలం అంకె మాత్రమేనని, నైపుణ్యం, పట్టుదల ఉంటే ఎంత వయసైనా అడ్డంకి కాదని దక్షిణాఫ్రికా వెటరన్ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ మరోసారి నిరూపించాడు. 47 ఏళ్ల వయసులో టీ20 క్రికెట్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతని సమకాలీన క్రికెటర్లు ఎప్పుడో రిటైర్మెంట్ ప్రకటించగా, తాహిర్ మాత్రం ఇప్పటికీ తన స్పిన్ మాయాజాలంతో అబ్బురపరుస్తూనే ఉన్నాడు.కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)లో గయానా అమెజాన్ వారియర్స్ తరఫున ఆడుతున్న తాహిర్, సెయింట్ లూసియా కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 17 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రోస్టన్ చేజ్ వంటి కీలక వికెట్ కూడా ఉంది. అతని స్పిన్ దెబ్బకు సెయింట్ లూసియా కింగ్స్ 119 పరుగులకే కుప్పకూలింది. అనంతరం గయానా జట్టు 18.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి సునాయాసంగా విజయం సాధించింది.ఈ ప్రదర్శనతో 47 ఏళ్ల 167 రోజుల



వయసులో టీ20 క్రికెట్‌లో ఐదు వికెట్లు తీసిన అత్యంత పెద్ద వయస్కుడైన ఆటగాడిగా తాహిర్ రికార్డు సృష్టించాడు. విశేషమేమిటంటే.. అతను తన సొంత రికార్డునే బద్దలు కొట్టాడు. 2025లో 46 ఏళ్ల వయసులో ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్‌పై ఐదు వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పాడు. ఈ వయసులోనూ అతని ఉత్సాహం, ఫిట్‌నెస్ యువ ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తోంది.

# స్పోర్ట్స్

## పాక్ క్రికెట్ జట్టుకు చేదు అనుభవం.. శరణార్థులంటూ హోటల్ వద్ద నిరసనకారుల ఆందోళన




యునైటెడ్ కింగ్‌డమ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ అండర్–19 క్రికెట్ జట్టుకు ఒక విచిత్రమైన, ఇబ్బందికరమైన అనుభవం ఎదురైంది. వలసలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే కొందరు ఆందోళనకారులు, ఈ యువ క్రికెటర్లను శరణార్థులుగా పొరబడి వారు బస చేస్తున్న హోటల్ వెలుపల గుమికూడారు. పోర్ట్స్‌మౌత్‌లోని మారియట్ హోటల్ వద్ద మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. కొంతమంది యువ ఆసియన్ పురుషులు ఒక కోచ్‌లో హోటల్‌కు వచ్చారని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి. దీంతో సుమారు 30 నుంచి 50 మంది వరకు నిరసనకారులు హోటల్ వద్దకు చేరుకున్నారు. వారిలో కొందరు ముసుగులు ధరించి ఉన్నారు. ఈ గందరగోళానికి కారణం, గతంలో వలసదారులను తీసుకువచ్చిన కోచ్ కంపెనీయే.. క్రికెట్ జట్టును కూడా తీసుకురావడమని తెలిసింది. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ జార్జ్ మ్యాడ్‌విక్ అక్కడికి చేరుకుని హోటల్ మేనేజర్, జట్టు కోచ్‌తో మాట్లాడారు. వారు పాకిస్థాన్ క్రికెట్ జట్టు అని ధ్రువీకరించడంతో, ఆందోళనకారులకు నచ్చజెప్పారు. "మీరు పొరపాటు పడ్డారు, వీరు క్రికెట్ జట్టు" అని చెప్పడంతో నిరసనకారులు కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు కూడా వచ్చి, ఎలాంటి నేరం జరగలేదని స్పష్టం చేశారు.ఈ ఘటనపై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్పందించింది. పాకిస్థాన్ బోర్డుతో మాట్లాడి, జట్టు సంక్షేమం గురించి ఆరా తీసింది. పర్యటనలో మిగిలిన మ్యాచ్‌లకు భద్రతను సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనను పలువురు ఖండించారు. కేవలం ఆసియా లేదా నల్లజాతి యువకులు గుంపుగా కనిపిస్తే చాలు శరణార్థులుగా అనుమానించడం ప్రమాదకరమని జాతి వివక్ష వ్యతిరేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి.

వార్త సాక్ష్యం
గురువారం 03 సెప్టెంబర్ 2026

# సినిమాలకు గుడ్‌బై చెప్పాలనుకున్న సమంత రాజ్ నిడిమోరు ఆపింది ఇలానే!





సినీ కెరీర్‌కు దాదాపు ముగింపు పలకాలని ఓ దశలో స్టార్ హీరోయిన్ సమంత భావించారట. అనారోగ్య సమస్యలతో ఏడాది పాటు విరామం తీసుకున్న ఆమె.. ఇక నటనకు దూరంగా ఉండాలని అనుకుంది. అయితే ఆమె భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరు మాత్రం అందుకు అంగీకరించలేదు. తనపై ఆయన పెట్టుకున్న నమ్మకమే మళ్లీ కెమెరా ముందుకు వచ్చే ధైర్యాన్ని ఇచ్చిందని సమంత తాజాగా వెల్లడించింది. ఓ ఇంటర్వ్యూలో సమంత తన జీవితంలోని ఆ దశను గుర్తు చేసుకుంది. ఏడాది పాటు విరామం తీసుకున్న తర్వాత ఇతర పనులు చేయాలని అనిపించిందని చెప్పింది. ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్న సూచనను సీరియస్‌గా తీసుకున్నానని తెలిపింది. తనకు నచ్చిన పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టానని, అలా 'సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్'గా మారానని చెప్పింది. అదే సమయంలో 'సిటాడెల్' షూటింగ్ చేయాల్సి వచ్చింది. అనారోగ్యంతో షూటింగ్ చేయడం తనకు అంత సౌకర్యంగా అనిపించలేదని సమంత చెప్పింది. తన కోసం చిత్రబృందం ఎదురుచూడటం, వారి సమయం వృథా కావడం ఇష్టం లేకపోయిందని పేర్కొంది. దీంతో నటనకు బదులుగా 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.అయితే రాజ్ నిడిమోరు ఆమె నిర్ణయాన్ని మార్చేశాడు. "ఆయనకు నాపై నాకంటే ఎక్కువ నమ్మకం ఉన్నట్టుంది. సెట్‌లో ఆయన ఉండటం నాకు ధైర్యం ఇచ్చింది" అని సమంత చెప్పింది. తాను దాదాపు కెరీర్ వదిలేయాలని నిర్ణయించుకున్నానని, 'సిటాడెల్' బృందానికి ఈ విషయంపై మెయిల్ కూడా పంపానని వెల్లడించింది. 'మా ఇంటి బంగారం'లో తొలుత సాయిపల్లవిని అనుకున్నారట. ఆమె నటించేందుకు నిరాకరించడంతో సమంత ఆ ప్రాజెక్టులోకి వచ్చింది. కథలో మంచి సామర్థ్యం ఉందని భావించి అది తెరపైకి రావాలని నిర్ణయించుకున్నానని ఆమె తెలిపింది. సమంతకు 2022లో మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆమె తన ఆరోగ్య పరిస్థితిపై పలు సందర్భాల్లో మాట్లాడింది. ప్రస్తుతం మళ్లీ వరుస ప్రాజెక్టులతో ఆమె సినిమాల్లో యాక్టివ్‌గా మారింది.

## భర్త సినిమా బ్లాక్‌బస్టర్.. థియేటర్లో కన్నీళ్లు పెట్టుకున్న భార్య!

సాధారణంగా ఒక సినిమా విజయం సాధిస్తే చిత్ర బృందం మొత్తం ఆనందంలో మునిగిపోతుంది. కానీ, ఆ విజయం వెనుక ఏళ్ల తరబడి పడిన కష్టం, ఎన్నో నిద్రలేని రాత్రులు, లెక్కలేనన్ని అవమానాలు ఉంటే ఆ ఆనందం భావోద్వేగభరితంగా మారుతుంది. తమిళ దర్శకుడు మతిమారన్ పుగళేంది విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. ఆయన దర్శకత్వం వహించిన 'మండాడి' చిత్రం గురువారం విడుదలై బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, ఆయన భార్య, ప్రముఖ లిరిక్ రైటర్ జయశ్రీ మతిమారన్ పెట్టిన ఎమోషనల్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమ కుటుంబ ఫొటోను షేర్ చేస్తూ జయశ్రీ తన ఎక్స్ ఖాతాలో భావోద్వేగభరితమైన నోట్‌ను పంచుకున్నారు. "ఈ రోజు ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఇప్పటికీ కదిలిపోతూనే ఉన్నాను. థియేటర్లో 'మండాడి' చిత్రానికి మీరు చూపిన ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ప్రతి క్షణం మేము కలిసి పడిన కష్టాలు, ఒకరికొకరం అండగా నిలబడిన రోజులు, ప్రతి కష్టాన్ని కలిసి ఎదుర్కొన్న క్షణాలు కళ్ల ముందు మెదిలాయి" అని ఆమె రాశారు."థియేటర్లో నేను ఏడ్చాను. చప్పట్లు కొట్టాను. గట్టిగా అరిచాను. అతడిని కౌగిలించుకున్నాను. ఈ భావోద్వేగాల మధ్య, నాకు చెప్పలేనంత గర్వంగా అనిపించింది. ఓపిక, పట్టుదల, నమ్మకం ఒక మనిషిని ఎంత బలంగా, ఎంత ఉన్నత స్థాయికి తీసుకెళతాయో చెప్పడానికి అతనే నిజమైన ఉదాహరణ. లవ్ యూ మతిమారన్. కష్టాల్లోనూ మనం కలిసి జీవించాం.. ఇప్పుడు ఈ విజయాన్ని, ఆనందాన్ని, ప్రతి అందమైన క్షణాన్ని కలిసి ఆస్వాదిద్దాం" అని ఆమె తన భర్తను ఉద్దేశించి రాసుకొచ్చారు. చివరగా, సినిమాలోని ఒక డైలాగ్‌ను ఉటంకిస్తూ, "పోరాటం నుంచి వేడుక వరకు సాగిన ఈ ప్రయాణం నాకు చాలా ప్రత్యేకం" అని ముగించారు.



## ఆడవాళ్ల సినిమా.. రూమ్‌లో అందరూ పురుషులే! ఇండస్ట్రీ తీరుపై 'దంగల్' నటి ఆవేదన

'దంగల్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి ఫాతిమా సనా షేక్, సినీ పరిశ్రమలో వేళ్లూనుకుపోయిన పితృస్వామ్యం, లింగ వివక్షపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తాజా వెబ్ సిరీస్ "హుంకార్-ది రోర్" ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ.. పరిశ్రమలో మహిళలు తమ గొంతు వినిపించడానికి ఎంతగా పోరాడాల్సి వస్తుందో వివరించారు. పితృస్వామ్య ధోరణులకు కేవలం పురుషులను నిందించడం సరికాదని, ఈ వ్యవస్థలో మహిళలు కూడా భాగమేనని ఫాతిమా స్పష్టం చేశారు. "ఈ పితృస్వామ్యం పురుషుల తప్పు మాత్రమే కాదు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. మనందరం ఒకే రకమైన సామాజిక వాతావరణంలో పుట్టి పెరుగుతాం. అందుకే అది మనలో అంతర్లీనంగా పాతుకుపోయింది. దీనిపై మనమంతా పోరాడాలి" అని ఆమె అన్నారు. పరిశ్రమలో తనకు ఎదురైన ఓ అనుభవాన్ని ఫాతిమా పంచుకున్నారు. మహిళా సాధికారతకు సంబంధించిన కథల చర్చలకు పిలిచినప్పుడు, ఆ గదిలో తాను తప్ప మరో మహిళ ఉండేది కాదని గుర్తుచేసుకున్నారు. "నిర్మాత వచ్చి ఇది మీకోసం అద్భుతమైన సినిమా అంటారు. మహిళ తన గొంతును వెతుక్కునే పాత్ర అని చెబుతారు. కానీ ఆ గదిలో నిర్మాత, దర్శకుడు, రచయిత అంతా మగాళ్లే ఉంటారు" అని ఆమె వివరించారు. అలాంటి సందర్భాల్లో తాను ఏదైనా సూచన ఇవ్వబోతే, వారు దాన్ని తీసుకోలేరని, వింత జోకులు వేస్తారని, మహిళల భావాలు ఎలా ఉంటాయో తమకే వివరిస్తారని (మాన్‌స్ప్లెయిన్) ఆవేదన వ్యక్తం చేశారు. హింసాత్మక ఘటనల విషయంలో కూడా మహిళల ఫీలింగ్స్ గురించి పురుషులే పాఠాలు చెబుతారని, అది పెద్ద విషయం కాదన్నట్టు మాట్లాడతారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే ప్రతి



మహిళా తన కోసం తాను నిలబడటం, పోరాడటం నేర్చుకోవాలని ఫాతిమా పిలుపు నిచ్చారు. ఇక ఆమె నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'హుంకార్-ది రోర్' విషయానికొస్తే.. ఇది ఒక కోర్ట్ రూమ్ డ్రామా. ఇందులో ఫాతిమా నిజాయతీ గల పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ సిరీస్‌ను ప్రియాంక చోప్రాకు చెందిన పర్పుల్ పెబుల్ పిక్చర్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, బిర్లా స్టూడియోస్, మంగత ఫిల్మ్స్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మించాయి. కరణ్ డి. కపాడియా, నిత్యా మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సిరీస్, సెప్టెంబర్ 25 నుంచి 'జియోహాట్‌స్టార్' (జీఆశీఎశోఝుతీ)లో స్ట్రీమింగ్ కానుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.